

# మనం



అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 5 - ఆగస్టు - 2025 : పేజీలు 12


## మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా సకాలంలో పరిష్కారం చూపండి

జిల్లా ఎస్పీ జగదీష్ ○ జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"కు 83 పిటీషన్లు



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 4 మనంన్యూస్ :** :మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని జగదీష్ ఆదేశాలుజారీచేశారు. జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్ )లో జిల్లా ఎస్పీ గారు 83 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో

మిగతా 2లో

## గోవా గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అంబిక



**అనంతపురం ఆగస్టు 4 మనంన్యూస్ :** తెలుగుదేశం సీనియర్ నాయకుడుపూసపాటిఅశోక్‌గజపతిరాజుఇటీవలగోవాగవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం తరపున ఆయనను కేంద్ర ప్రభుత్వం గోవా గవర్నర్‌గా నియమించింది. సోమవారం అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగాకలిసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశాడు.

### విద్యార్థుల సమగ్రవికాసానికి

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**గోరంట్ల ఆగస్టు 04 మనంన్యూస్:** విద్యార్థుల సమగ్రవికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. సోమవారం గోరంట్ల మండలం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ మరియు నార్కోటిక్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్సరానికి తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిం చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమ విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా భాషా పరంగా, అభ్యాసపరంగా వారిని సమానంగా తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగుతోందన్నారు.మన ప్రాంతానికి ప్రత్యేకించి నాణ్య మైన ఇంగ్లీష్ విద్య అవసరం ఉంది. గ్లోబల్ స్థాయిలో ఎదగాలంటే భాషా సామర్థ్యం తప్పనిసరి. అయితే, అదే సమయంలో తమ మాతృభాష తెలుగు మీద గౌరవం కోల్పోకుండా, రెండు భాషల్లోనూ చక్కటి ప్రావీణ్యం పెంపొందించేందుకు పాఠశాలలోని అధ్యాపకులు కృషి చేయాల న్నారు. పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులు,

మిగతా 2లో



## చంద్రబాబు సార్.. రైతుల తరఫున ఇవే మా కృతజ్ఞతలు



- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై వెంకటాపురంలో వినూత్న కార్యక్రమం
- ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం
- సరైన సమయంలో రైతుకు ఆర్థిక చేయూతనందించారన్న సునీత

**అనంతపురం ఆగస్టు 4 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సార్ ఖరీఫ్ సీజన్ లో సరైన సమయంలో మాకు ఆర్థిక సాయం చేశారంటూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వెంకటాపురంలోని వ్యవసాయక్షేత్రంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వినూత్న కార్యక్రమం చేపట్టారు. వ్యవసాయ పొలంలో రైతులు, మహిళా రైతులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి నవ ధాన్యాలతో అభిషేకం చేశారు. సీఎం సార్ మీకి కృతజ్ఞతలు అంటూ

మిగతా 2లో

## రోడ్డు పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

✦ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలి



**గోరంట్ల ఆగస్టు 2 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలో మార్కెట్ రోడ్డు బస్టాండ్‌సర్కిల్‌నుండి సింగిరెడ్డి పల్లికి వెళ్లే రోడ్డు వద్ద వరకు 80 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డు పనులని స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖమంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ

మిగతా 2లో



## తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత

➲ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి ➲ ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 04 మనంన్యూస్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2025ను ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలోమహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2025 పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 01వ తేదీ నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును జిల్లాలో నిర్వహించాలన్నారు. తల్లి పాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లి పాలసంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దామన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కు

మిగతా 2లో

# విద్యార్థుల సమగ్రవికాసానికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

బోధన సిబ్బంది మధ్య పరస్పర అవగాహన పెరుగు తుంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గతంలో జాతీయ రహదారి పక్కన కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించామని.. అయితే విద్యార్థుల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని నాసిన్ వెనుక వైపు భూమిని కేటాయించి ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ హైవే ప్రక్కన ఉండే విద్యా సంస్థల కోసం భద్రతా చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో రాణిం చడానికిఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలన్నారు. క్రీడలు విద్యార్థుల ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకుఉపాధ్యాయుల పాత్రఎంత ఉంటుందో.. ఇంటి వద్ద తల్లిదండ్రుల పాత్ర అంతే ఉంటుంద న్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాసిన్ జాయింట్ డైరెక్టర్ డి.సత్య దివ్య రమ్య, డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణారావు ,గోరంట్ల తహశీల్దార్మారుతి, విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాల అందజేయండి

- జిల్లాలో ఈనెల ౪ నుంచి 13వ తేదీ వరకు నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

- కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలి



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 04 మనంన్యూస్** : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించేందుకు వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి ఆయా శాఖల అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు.సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఉన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ కోసం వచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం అధికారులు, డ్వామా, సంబంధిత శాఖల అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యటన చేయనుందని తెలిపారు. నేషనల్ లెవెల్ మానిటర్ టీంకి క్షేత్రస్థాయిలో అవసరమైన వివరాలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో జరిగిన కార్యక్రమాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి విజయగాధల వివరాలను వారికి తెలపాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, మండల, గ్రామ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాతీయస్థాయి మానిటర్ టీంకి సహకారం అందించాలన్నారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రిఆవ్వాస్ యోజన (గ్రామీన్), జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం ( ఎన్ఎస్ఏపి ), దయాల్ అంతోదయ యోజన - ఎన్ఆర్ఎల్ఎం ( డిఏవై - ఎన్ఆర్ఎల్ఎం ), ప్రధానమంత్రి గ్రామ సరోవరం పథకం ( పిఎంజిఎస్ వై ), పార్లమెంట్ ఆదర్శ్ గ్రామ యోజన ( ఎస్ఏజీవై ), ప్రధానమంత్రి వ్యవసాయ సంజయ్ పథకం వాటర్ షెడ్ అభివృద్ధి ( పిఎంకెఎస్ వై ), డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం ( డిఐఎల్ఆర్ఎంపి ), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల సర్వే మరియు మ్యాపింగ్ (స్వామిత్వ) పథకాలను నేషనల్ లెవెల్ మానిటర్ టీం పర్యవేక్షణ చేయనుందని తెలిపారు. ఈనెల 13వ తేదీన జిల్లాలో పర్యటన ముగించుకుని క్షేత్రస్థాయిలో వారు గమనించిన విషయాలు, అంశాల గురించి ఇంచార్జిజిల్లాకలెక్టర్కి తెలియజేస్తారు.ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖనేషనల్లెవెల్మానిటర్టీంరీసెర్చ్ ఆఫీసర్ డా.జి.సాంబశివరావు, అసిస్టెంట్రీసెర్చ్ఆఫీసర్ సబ్బతి నవ్య, డ్వామా పిడి సలీం బాషా, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పీడి శైలజ, డిఆర్డిఏ ఎపిడిలు గంగాధర్, సత్యనారాయణ, సర్వే ఏడి రూప్ల నాయక్, పాల్గొన్నారు.

# పిటీషన్ పై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించినా ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఆటో డ్రైవర్

**- తన అవసరాలకు చేసుకున్న అప్పులు తీర్చుకోలేక బెదిరింపు ధోరణితో ఈ అఘాయిత్యానికి యత్నించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి - అనంతపురం టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ యాదవ్**

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 4 మనంన్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ బాలకృష్ణ స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి సోమవారం ఉదయం వెళ్లారు.తనకు అప్పులు అధికంగా ఉన్నాయని... ఋణదాతలు కట్టమని వేదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్ అంద జేశారు. సదరు పిటీషన్ పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తు బుక్కరాయ సముద్రం సి.ఐకు మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. పిజిఆర్ ఎస్‌లోనే రుణదాతలను పిలిపించి అక్కడికక్కడే పరిష్కారం చేయాలని బాలకృష్ణ డిమాండ్ చేయడమే కాకుండా బెదిరింపు ధోరణితో పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పెట్రోల్ శరీరంపై చల్లుకుని డిపిఓ ఆవరణలో ఆత్మహత్యాయత్నం చేశాడు.అక్కడే వివిధ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది గమనించి అతనిని అడ్డుకుని సురక్షితం చేశారు.ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఉం టుందని... చట్టపరిధిలో మాత్రమే పరిష్కరి ంచుకోవడానికి ప్రయత్నం చేయాలని సి.ఐ సూచించారు. ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన బాలకృష్ణపై కేసు నమోదు చేశామన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

**పుట్టపర్తి ఆగస్టు 4 మనంన్యూస్** : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) , జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పయ్యావుల ప్రవీణ్, షేక్ మహమ్మద్ అయూఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ రెడ్డి, ఐజేయూ సభ్యులు ప్రభాకర్ నాయుడు, నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు రసూల్, సామ్నా జిల్లా అధ్యక్షులు డేవిడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్‌లు తెలిపారు. (ఆగస్టు) 5వ తేదీ మంగళ వారం జర్నలిస్టులు డిమాండ్స్ డే పాటించాలని, జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు, మండలకేంద్రా లలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో జర్నలిస్టులంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చిన అక్రిడిటేషన్లు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు వారి వారి ప్రాంతాలలో ఈనెల ఐదో తేదీ మంగళవారం నాడు ప్రదర్శనలు, నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా యూనియన్ డిమాండ్ చేస్తుంది అన్నారు. ప్రభుత్వం దృష్టికి మన సమస్య వెళ్లేలా జర్నలిస్టుల సంఘటిత శక్తిని నిరూపించవలసిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.గతంలో జర్నలిస్టులకు ఉన్న బీమా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలి, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని డిమాండ్, రిటైర్డ్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

# మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా సకాలంలో పరిష్కారం చూపండి

పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధితపోలీసుఅధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలుతీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు,రస్తావివాదాలు,తదితరఅంశాలపైఫిర్యాదులుఅందాయి. కార్యక్రమంలోమహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.



## రోడ్డు పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

నాణ్యతగా పనులు జరిగేట్లు చూడాలని , పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు నాయకులకు సూచిం చారు. ఈ సందర్భంగా బస్టాండ్ సర్కిల్‌లో తోపుడు బండ్ల చిరు వ్యాపారులతో మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వస్తున్న పథకాలు సక్రమంగా వస్తున్నాయా... మీ వ్యాపారాలు ఎలా ఉన్నాయి... అని వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఓటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత

అని, తొలి టీకా, జీవితానికి కవచం - ఆరోగ్యభవితకు బలమైన పునాది అని, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పీడి నాగమణి, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సార్.. రైతుల తరఫున ఇవే మా కృతజ్ఞతలు

రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరైన సమయంలో ఆర్థిక చేయూతనందించే విధంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. దీనిపై అన్ని ప్రాంతాల్లోనూ రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మొదటి విడతగా 7000 రూపాయలు అందించారని.. మరో రెండు విడతల్లో 13 వేల రూపాయల సాయం అందుతుందన్నారు. దేవుడి దయవల్ల ఒక మంచి వర్షం కురిసినా జిల్లా వ్యాప్తంగా పంటల సాగవుతుందని ఆమె అన్నారు. ఇప్పటికే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు, గోకులం షెడ్లు వంటివి ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ రైతు పక్షపాతిగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారికి అడ్డంగా ఉన్న బంకులు తొలగింపు

హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు



**ఆమడగూరు ఆగస్టు 04 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. భక్తులు, ప్రజలు సౌకర్యార్థం కోసం ఆలయ ధర్మకర్త పోట్టా పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో రహదారికి అడ్డంగా ఉన్న బంకులను తొలగించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు జ్యోతి ఉత్సవాలు ప్రతి ఏటా ఉగాది పండుగను పురస్కరి ంచుకొని ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. అయితే శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చేందుకు సరైన రహదారి లేకపోవడంతో అమ్మవారి జ్యోతు ఉత్సవాలు ,కానీ అమ్మవారి నీ దర్శించుకు నేందుకు భక్తులు ఇబ్బందులు పడేవారు. ఎట్టికేలకు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తుల శ్రేయస్సు దృష్ట్యా రహదారి వెడల్పు పనులు చేపట్టడంతో మండల ప్రజలతోపాటు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు

# పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

– పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి – ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 04 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. ఇంచార్జ్ జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 463 అర్జీలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా గడువుతీరక ముందే సకాలంలో, ఎప్పటికప్పుడు అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శ కంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జీరో పావర్టీ పి4కి సంబంధించి మార్గదర్శుల గుర్తింపును వేగవంతం చేయాలని, ఇందులో వెనుకబడిన ఆయా మండలాల అధికారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకురావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డివిఈఓ వెంకట రమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, బీసీవెల్ఫేర్‌డిడికుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియా జుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

– అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు – జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్



**పుట్టపర్తి ,ఆగస్టు,4 మనంన్యూస్ :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతోవచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణరెడ్డి,పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగాజిల్లాకలెక్టర్‌టిఎస్ చేతన్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలానిర్ణీతగడువులోపు తప్పనిసరిగా పరి ష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపె నింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని....కదిరి మండలం మూర్తి పల్లె కు చెందిన బి. శ్రీనివాసులు నాయక్ మాకు చెందవలసిన భూమి మాకు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరియున్నారు. బుక్కపట్నం మండలం, గసికావారిపల్లి గ్రామానికి చెందిన ఇల్లూరి మల్లమ్మ తన పొలం లోకి వెళుటకు రాస్తా సమస్యను పరిష్కరించాలని అభ్యర్తించారు. సోమందేపల్లి మండలం, కొలిమిపల్లి గ్రామానికి చెందిన జి. చిన్న కృష్ణ తన అధీనంలో ఉన్న భూమి 22-ఏ లిస్ట్ నుండి తొలగించాలని కోరారు. సోమవారం కార్యక్రమంలో పుట్టపర్తి-85, పెనుకొండ-79,ధర్మవరం-72,కదిరి-33, వినతులుమొత్తం269అర్జీలుస్వీకరిం చడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలోవివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.



## డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు..

**ఓడిచెరువు, ఆగస్టు 04, మనంన్యూస్ :** డబ్బా పాలు వద్దు. తల్లి పాలు ముద్దు అంటూ ప్ల కార్డులతో కొండకమర్ల 4వ అంగనవాడి కార్యకర్త భారతి ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలు పిల్లలు కలసి ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కొండ కమర్ల ఫోర్త్ సెంటర్ నందు సోమవారం తల్లిపాల వారోత్సవాలునిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ఆదేశాల మేరకు ర్యాలీ గర్భిణీలు చిన్నపిల్లలు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త భారతి, హెల్పర్ సులోచన, గర్భిణీలు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



## ఊరూరా 'మీ సమస్య...మా బాధ్యత'

**రాప్తాడు, ఆగస్టు 4,మనంన్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరపు మురళి ఆదేశాలతో సోమవారం బొమ్మేపర్తి, బుక్కచర్ల లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మీ సమస్య -మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కురుబ రాష్ట్ర అధ్యక్షులు రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణయ్య,సహకార సంఘం అధ్యక్షులు గోపాల్, బ్రహ్మానందం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓబులేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న ఓబులేష్, రఘునాథ్ రెడ్డి, శీన, డీలర్ ఎర్రప్ప ఎర్రి స్వామి , క్లస్టర్‌ఇంచార్జ్‌రాము,నారాయణస్వామి,తిరుపతి రెడ్డి,విశ్వనాథ రెడ్డి, చెన్నయ్య, ఎర్రి స్వామి, గోపాల్, రామకృష్ణ, నరసింహులు, స్థానికులు పాల్గొన్నారు.



## వర్షం కోసం అయ్యప్ప విగ్రహానికి జలాభిషకం



**ఓడి చెరువు,ఆగస్టు 04, మనంన్యూస్ :** మండలంలో తీవ్ర వర్షాభాగం నెలకొన్న నేపథ్యంలో ఓడీ చెరువు మండలం ఎం. కొత్తపల్లి బండపై వెలసిన అయ్యప్ప స్వామికి ఎం కొత్తపల్లి వడ్డీ వారి పల్లి ఓడి చెరువుకు చెందిన భక్తులు సోమవారం 101 బిందె లతో జలాభిషేకం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర వర్షాభాగం నెలకొన్న నేపథ్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో 101 బిందెలతో స్వామివారి విగ్రహానికి జలాభిషేకం,పూజలునిర్వహించారు. వర్షాభావపరిస్థితులు నెలకొన్న సమయం లో అయ్యప్ప స్వామికి జలాభిషేకం నిర్వహిస్తే వర్షాలు తప్పక కురుస్తాయని స్థానిక ప్రజల నమ్మకం. అందుచేత అయ్యప్ప స్వామికి జలాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు టైలర్ నిజాం టైలర్ రాము,హెూటల్‌కిష్ట ఇన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.


## పూర్వపు విద్యార్థి సొంత ఖర్చులతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**గోరంట్ల ఆగస్టు 4 మనం న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖాధికారి జాన్ రెడ్డప్పఆధ్వర్యంలోపాఠశాల పూర్వపు విద్యార్థి అందించిన ఆర్థిక సహాయంతో విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు తయారు చేయించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ మాట్లాడుతూ వీటిని తయారు చేయడానికి అయ్యే ఖర్చును ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వపు విద్యార్థి బాలప్ప గారి నరేష్ యొక్క దాతృత్వాన్ని కొనియాడారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని చాటాలని , అలాగే పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రుల మరియు గ్రామస్తుల యొక్క భాగ స్వామ్యం , సహకారం ఇదేవిధంగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ఉపాధ్యాయులు జయ చంద్రనాయక్ , నాగలీల , సంప్రీతి బాయి , సునంద మరియు పాఠశాల విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉందని వైద్యులు



**కుందుర్పి, ఆగస్టు 04,మనంన్యూస్ :** మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుబాటులో ఉండని వైద్యులు, రోగులు చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యుల కోసం పడిగాపులు కాసి వెనక్కి వెళ్ళిపోయారు. సోమవారం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వవైద్యురాలు తరుణ్ సాయి విధులకు గైహాజరయ్యారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విష జ్వరాలకు సంబంధించిన రోగులు ఆరోగ్యకేంద్రానికివచ్చివైద్యులులేకపోవడంతో వెనక్కి వెళ్లిపోయారు. ఘటనకు సంబంధించిన విషయాలను డాక్టర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా నేను ఇటీవల బలిపై ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చానని, సర్వీస్ రిజిస్టర్ కోసం జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి వెళ్లాలని బదులిచ్చారు.

# కస్తూర్బా... పల్లె చదువుకి పటిష్ట నిలయం

టీచర్లతోనే తల్లుల మాదిరి నిబద్ధత విద్యార్థుల్లో నూతన శక్తి యోగా, గేమ్స్, విలువల బోధనతో సుస్థిర జీవనశైలికి శిక్షణ ■ అధికారులు పలుమార్లు పర్యటించి పాఠశాలను మెచ్చుకున్నారు ■ ప్రిన్సిపల్ నాగసత్య








**గార్లదిన్నె ఆగస్టు 4 మనంన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడినవని అంటారు. కానీ గార్లదిన్నెలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చూస్తే ఆ మాటే వెనక్కి తీసుకుంటారు. కార్పొరేట్ మాదిరి గానూ కాదు కార్పొరేట్ కి మార్గదర్శకంగా నిలిచే విధంగా విద్యాబోధన, నైతికత, వ్యక్తిత్వ వికాసం, అన్నింటిలోనూ ముందుంటు ప్రభుత్వం చేపట్టిన చదువే మార్గం అనే తత్వానికి జీవం పోస్తుంది. గార్లదిన్నె మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పేరు వినగానే ఇప్పుడు విద్యా రంగంలో విశ్వాసం కలుగుతుంది. ఆరవ తరగతినుండి ఇంటర్ వరకూ 280 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. కానీ ఇది కేవలం చదువుకునే స్థలం కాదు పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కేంద్రంగా మారింది. ఉదయం వ్యాయామం, యోగా, సృజనాత్మక తరగతులు సాయంత్రం ఆటలు, పోటీలు ఈ పాఠశాలలో చదువుతో పాటు శరీర సౌష్టవం, మనోధైర్యం, ఆచరణ పరంగా విలువలు నేర్పుతున్నారు. పదో తరగతి విద్యార్థినులు గత ఏడాది 85 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాలలో సాగుతున్న నాణ్యతను నిగూఢంగా తెలుపుతోంది. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తల్లుల్లా, తోబుట్టువుల్లా మారి బోధన అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ నాగ సత్య పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిని నిష్ణాతురాలిగా తీర్చిదిద్దబడు తోంది. భోజనంలో ప్రభుత్వం సూచించిన మెనూను సమర్థవంతంగాఅమలుచేస్తూ,మూడుపూటలా రుచికర మైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదిగేలా టీచర్లు కట్టుబాటుగా పని చేస్తున్నారు అన్ని ఆమె తెలిపారు. ఇంత శ్రమను చూసిన విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ అధికారులుపాఠశాలనుపర్యటించికస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆదర్శంగా నిలుస్తోంది అని మెచ్చుకున్నారు.







## శ్రీ సోమావతి అక్క దేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు



**పుట్టపర్తి ఆగస్టు 4 మనంన్యూస్:** ఓబుల దేవర చెరువు మండల పరిధి లోని దాది రెడ్డి పల్లి గ్రామ సమీపంలో సొమవతి నది ఒడ్డున వెలసిన శ్రీ సొమావతి అక్క దేవతల ఆలయంలో సోమవారం గోరంట్ల వాస్తవ్యులు శ్రీదేవి, శ్రీనివాసులు దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి వెంకటేష్ ఆలయంలో ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్నదానం నిర్వహించారు.



## తల్లిపాలే బిడ్డ ఆరోగ్యంగా పెరుగుదలకు శ్రీ రామ రక్ష

– తల్లిపాల వారోత్సవాల్లో అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి

**మడకశిర, ఆగస్టు 04 మనంన్యూస్:** పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగు దలకు తల్లి పాలు శ్రీరామ రక్షనని అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి తెలిపారు. మడకశిర మండలం,కదిరే పల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లి పాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఆమె స్పష్టంగా వివరించారు. తల్లిపాలు తోపడం వలన బిడ్డ తల్లిమధ్య ఎంతో అన్యోన్యత ఆప్యాయత పెరగడమే కాక వారి శరీర ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. కిషోరీ బాలికల సమావేశం నిర్వహించి బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్ఎం,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు,తల్లులు,బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



## పాత మొబైల్ ఫోన్‌తో పనిచేయలేము

– ప్రతిది వ్రాతములకంగానే రికార్డులు సిద్ధం చేస్తాం – పాత మొబైల్ ఫోన్లను వాపస్ ఇచ్చిన అంగన్వాడీలు



**మడకశిర,ఆగస్టు 04,మనంన్యూస్:** ప్రభుత్వం గతంలో అంగన్వాడీలకు ఇచ్చిన పాత ఫోన్‌లతో తాము పనిచేయలేమని అంగన్వాడీలు నిరసన కార్యక్ర మం చేపట్టారు.మడకశిర పట్టణంలో ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగ న్వాడీలు పాత ఫోన్లు వద్దు కొత్త ఫోన్లు ముద్దు అంటూ సిఐటి యు ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం సీడీపీఓ కార్యాలయం ఆవరణంలో అంగన్వాడీ కార్యకర్తలు సమావేశమై పాత మొబైల్ ఫోన్లను తిరిగి వాపస్ ఇచ్చారు.ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీదేవి,జిల్లా కమిటీ ప్రాజెక్ట్ అధ్యక్షులురాలు ఉషారాణిలు మాట్లాడుతూ అంగన్వాడీ లకు గత నాలుగు సంవత్సరాల క్రితం 2జీబీ ఫోన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అవి ప్రస్తుతం పని చేయడం లేదన్నారు. దింతో మొబైల్ తో పాటు సిమ్ కార్డు రెండింటిని సీడీపీఓ కార్యాలయంలో వాపస్ ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిదంగా బాల సంజీవిని యాప్‌లో ఒక లబ్ధిదారుని దాదాపు ఎనిమిది నుంచి పది సార్లు ఫోటో తీయాలని దింతో చాలా ఇబ్బంది కరంగా ఉందన్నారు.లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చినప్పుడు టవర్ నెట్ సహకరించడం లేదన్నారు. మళ్లీ వాళ్ళ ఇంటికి అంగన్వాడీలు వెళ్ళి నప్పుడు వాళ్ళు ఉండరన్నారు.అంతేకాక తాము పదేపదే అంగన్వాడీ సెంటర్ దగ్గరికి రాలేమని లబ్ధిదారులు బహటంగానే తెలియజేస్తూన్న రన్నారు. కానీ ఈ రెండు యాప్ లు కలిసి ఒకే యాప్ చేయాలని, అలాగే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు అన్ని అంగన్వాడీలకు అమలు చేయాలని, అందులో ముఖ్యంగా తల్లికి వందనం,అలాగే సంవత్స రానికి ఇచ్చే మూడు సిలిండర్లు ఇవేమీ అంగన్వాడీ టీచర్లకు వర్తించడం లేదన్నారు. ఇవన్నీ కూడా మనకు కల్పించాలని కోరుతూ పలు డిమాండ్లతో సోమవారం సీడీపీఓ కార్యాలయం దగ్గర మొబైల్స్ ఫోన్లు రిటర్న్ ఇస్తూ అంగ న్వాడీలు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మడకశిరఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ యూనియన్ నాయకురాళు ,, పద్మావతి, అరిఫా, ఇందిరమ్మ,గీతాబాయ్, వెంకమ్మ,సెక్టర్ నాయకురాళు ,,అంగన్వాడీ కార్యకర్తలు కలసి తమ పాత మొబైల్ ఫోన్లను రిటర్న్ చేసారు.



## కలెక్టర్, ఎస్పీని కలిసిన మాల మహానాడు నాయకులు

ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టాలి అని వినతి

**అనంతపురం ఆగస్టు 4 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, మరియు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ సోమవారం మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు జొల్లు ఓబులరాజు, అరకు యేసు పాదం జిల్లా కమిటీ యువజన అధ్యక్షులు, అనంత పురంఅర్బన్‌జూటూరుమారుతిమర్యాద పూర్వకం గా కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు అధికమవుతు న్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఈ సంద ర్భంగా మాల మహానాడు నాయకులు కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రాల ద్వారా తెలియ జేశారు. స్వా తంత్రంవచ్చి80సంవత్సరాలుఅవుతున్న గ్రామాల్లో దళితులకు ఆలయ ప్రవే శానికి అభ్యంతరాలు ఎదురవుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. మృతదేహా లనుఖననం,దహనంచేసుకోవడానికిస్మశాన వాటిక లవద్దఎస్సీలుఇబ్బందిపడుతున్నారనిమాల మహానా డు నాయ కులు పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపైపోలీస్‌శాఖఆధ్వర్యంలోగ్రామాల్లో అవగా హనకార్యక్రమాలుచేపట్టాలనిఎస్పీకి విన్నవించారు.



# అర్బన్ సీఐను సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు



**రాయదుర్గం ఆగస్టు 4 మనంన్యూస్ :** సైబర్ క్రైమ్ కేసును చేదించిన రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్ ను సోమవారం పట్టణ కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సన్మానించిన ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు.సైబర్ క్రైమ్ కేసులే కాకుండా పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న అనంతపురం జిల్లా పోలీసు వారికి విద్యార్థి యువజన సంఘాలుగా ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్. అనంతపురం జిల్లా అధ్యక్షుడు కావలి కోట్రేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు భంగి శివ మాట్లాడుతూ పాన్ ఇండియా సైబర్ క్రైమ్ (అంతర్జాతీయ అంతర్జాల దోపిడీ) కేసును ఛేదించి ముఠాను పట్టు కొని ఏపీ కే వన్నెతెచ్చిన అనంత సూపర్ పోలీస్ అన్నింటా ప్రశంసలు అందుకున్నారు.ఈక్రమంలో సోమవారం పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిశాలువా కప్పి పూలమాలలు వేసి ప్రత్యేక అభినందనలు తెలపామన్నారు. కేంద్రం లో సైబర్ నేరాల కట్టడికి ప్రత్యేక బృందాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీర్తి, ప్రతిష్ఠలు నిలిపేల అనంత సివిల్ పోలీసులు ఎస్పీ జగదీష్ నేతృత్వంలో దాదాపు నెల రోజులకు పైగా స్పెషల్ టీంలో రూరల్ సీఐ వెంకటరమణ రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ కణేకల్లు ఎస్ఐ నియామకంతో ఆక్రైమ్‌ను గుట్టు రట్టు అయ్యేలా పనితీరు ప్రతిభ కనబరి చడం ప్రశంసనీయం అని నాయకులు అన్నారు.రాయదుర్గం మండలం వ్యాపారాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రూ.1.73 కోట్ల బాధితుడి పిర్యాదు అందు కొని కాంబోడియా దేశం నుండి సైబర్ వల వేసి క్రిప్టో కరెన్సీ స్వదేశ సరిహద్దు దాటే పరిధిలో యత్నాన్ని భగ్నం చేసి ఐదుగురు సైబర్ ముఠాను అరెస్ట్ చేసి రూ.41.20 లక్షల నగదు సైబర్ సామగ్రి స్వాధీనం చేసుకున్న రాయదుర్గం నియోజకవర్గం పోలీసులను విద్యార్థి యువజన సంఘాలు అభినందించారు.ఇలాంటి కేసులు మరెన్నో కూడా చేదించి బాధింపబడ్డ ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి పోలీసు వారు అన్ని రకాలుగా కృషి చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో నకిలీ యాప్ల వల్ల ఫేక్ ఫోన్ కాల్స్ కు జాగ్రత్త ప్రజలు వహించాలి ఇట్లాంటి అరుదైన కేసులను సైబర్ క్రైమ్ కేసు చేదింపు పై జిల్లా ప్రజలతో పాటు సామాజిక బాధ్యత. కలిగిన ప్రతి ఒక్కరూ హర్షించదగ్గ విషయం అంటూ వర్షం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతతో. ఏ అవసరం వచ్చినా పోలీసు వారికి విద్యార్థి యువజన సంఘాలు ఎప్పుడూ కూడా అందుబాటులో ఉంటామనిజిల్లాపోలీసువారికిఅన్నారు.ఈకార్యక్రమంలోఏఐవైఎఫ్ .ఏఐఎస్ ఎఫ్. ఎస్ఎఫ్ఐ కుమార్ నాగయ్య గౌతమ్ రాజు మనోజ్ వంశి పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 4 మనం న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఏడాది జూన్ నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డులకు జిల్లా ఎస్పీ జగదీష్ సోమవారం ఆర్థిక సాయం అందించారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి తోటి హోంగార్డులు నుంచి ఒకరోజు వేతనం రూ. 5,11,200/- మరియు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ. 10 వేలు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద రూ 10 వేలు శ్రీసత్యసాయి జిల్లా హోంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 వేలు గవర్నమెంట్ నుంచి బరియల్ చార్జెస్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్లో శుక్రవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసు కోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగిం చుకోవాలని ఎస్పీ సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతి చెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రామురు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో మొదటి విడత నగదు జమ

– పలాభిషేకం చేసి,సంబరాలు చేసుకుంటున్న ఎర్రగుంట గ్రామం రైతులు



**పెనుగొండ/పరిగి ఆగస్టు 04 (మనంన్యూస్) :** ఆంధ్రప్రదేశ్ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం ఎర్రగుంట గ్రామంలో కూటమి నాయకులు మరియు రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అనేక పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మొదటి విడతలో 7వేల రూపాయలు అందాయి, ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంది, గత వైసిపి ప్రభుత్వం రైతులకు ద్రోహం చేసింది, కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రైతులకు,ప్రజలకు మేమున్నామంటూ వెన్నంటి నిలబడుతున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాలు కాల వ్యవధి తీసుకున్నారు, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ పథకాలను ఏడాదిలోనే అమలు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది,ఇందులోభాగంగానేఆగస్టునెల15న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించినందుకు మేము మహిళల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అంటూ తెలిపారు. ఇందులో భాగంగానే ప్రత్యేకధన్యవాదాలుతెలిపి, పలాభిషేకం చేయడం జరిగింది అంటూ తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగుంట రైతులు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# బసంపల్లిలో మీ సమస్య, మా బాధ్యత కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 4 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే సదుద్దేశంతో మీ సమస్య మా బాధ్యత అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ గ్రామాలలో ఉన్న సామాన్య ప్రజలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సదుద్దేశంతో ప్రవేశపెట్టిన మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ ఎల్ నారాయణ చౌదరి సూచనలతో మండలంలోని మేడాపురం పంచాయతీ బసంపల్లి, పెద్ద మొగలాయి పల్లి గ్రామంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను స్థానిక అధికారులు, నాయకులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహులు, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, రాప్తాడు నియోజకవర్గం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు బసంపల్లి చెన్నరాయుడు, శీలం పనింద్ర, బండ్ల రాము, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి, డీలర్ వెంకటేష్ ,హరి, మునిరత్నం, రామాంజనేయులు, కేసి బయన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన 23 మంది కానిస్టేబుల్‌లను సత్కరించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 4 మనంన్యూస్ :** నిరుద్యోగ అభ్యర్థులకు చేయూత అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ డిజిటల్ లైబ్రరీ నిర్వహించిన విషయం తెలిసిందే సదరు లైబ్రరీలో... ప్రిపేర్ అయిన వారిలో 23 మంది అభ్యర్థులకు ఇటీవల వెలువడిన ఫలితాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి... ఇందులో 13 మందికి సివిల్, 10 మందికి ఏపీఎస్పీ విభాగాలలో కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి.వీరందర్నీ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్ కు పిలిపించి 23 మందిని శాలువాకప్పి సన్మానించారు. వీరిలో పోలీసు పిల్లలు, రైతు బిడ్డలు ఉన్నారు. కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ డిజిటల్ లైబ్రరీ ఎలా ఉపయోగపడింది. ఈవెంట్స్ కోసం జిల్లా పోలీసుశాఖ ఉచితంగా ఇచ్చిన తర్ఫీదు ఎలా దోహదపడిందో ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు.తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడానికి సహాయపడిన జిల్లా ఎస్పీకి కూడా ఉద్యోగాలు సాధించిన 23 మంది అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు

## సికె పల్లిలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం



**చెన్నేకొత్తపల్లి ఆగస్ట్ 4 మనంన్యూస్:** మండల కేంద్రము నందు ఉన్న అంగన్వాడీకేంద్రంలోప్రపంచతల్లిపాలవారోత్సవాలు కార్యక్రమాన్ని ఐసిడిఎస్, సిడిపిఓ కవితా దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఆగస్టు 1తేదీ నుంచి 7 తేదీ వరకు నిర్వహించనున్నామన్నారు. అంగన్వాడీలు, బాలింతలకు సూచిస్తూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామరక్ష, బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల తల్లిపాలు పట్టడం సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం, తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదుగుతారని తెలిపారు. పిల్లలు పుట్టిన మొదటి ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలే ఆహారంగా ఇవ్వాలి, ఆరు నెలల నుండితల్లిపాలతోపాటుఅనుబంధఆహారాన్ని ఇవ్వాలి, తల్లులు ఎంత ఎక్కువగా తల్లిపాలు శిశువుకు అందిస్తే అంత శ్రేయస్కరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రశాంతి, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు , ఎంఎస్‌కె,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది , గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశానికి డుమ్మా కొడుతున్న అధికారులు

**కుందుర్పి, ఆగస్టు 04,మనం న్యూస్ :** మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోఆంధ్రప్రదేశ్ప్రభుత్వంప్రతిష్టాత్మకంగాచేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశానికి సంబంధిత అధికారులు కేవలం కొంతమంది మాత్రమే సమావేశానికి హాజరై కేవలం రిజిస్టర్ లో సంతకాలు చేసి, సమావేశానికి హాజరైనట్లు కూర్చొని ఫోటోలు తీసుకుని వెంటనే వెళ్ళిపోతున్నారు. ప్రజల సమస్యలు వినడం గాని, ప్రజల నుండి వినాథులు తీసుకోవడం గానీ ఏ ఒక్క అధికారి కూడా చేయడం లేదు. తూతూ మంత్రంగా జరిగిపోతుంది. వెంటనేసంబంధితఅధికారులుపర్యవేక్షణచేసి,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు హాజరుగాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# పీడిస్తున్న యూరియా కొరత



**బొమ్మనహల్ ఆగస్టు 4 మనం న్యూస్ :** మండల రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. సీజన్ ప్రారంభంలోనే పంటల సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసి రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకోలేదు.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా వేలాది ఎకరాలల్లో వ్యవసాయమే ఫణంగా పెట్టుకుని జీవనం సాగిస్తున్న రైతులు మొక్కజొన్న,పత్తి, ఎక్కువ శాతం వరి పంటలు సాగు చేశారు. ముఖ్యంగా హెచ్ఎల్సీ పరిధితో పాటు వ్యవసాయ బోరు బావుల కింద మొక్కజొన్న, టమోటా, మిరప, పత్తి, టమోటా, వరి నాట్లు ఉపందుకున్నాయి. ముఖ్యంగా ఈ పంటలకు యూరియా వినియోగం ఎక్కువగానే ఉంటుంది. దీంతో యూరియా కోసం ఖరీఫ్ సీజన్ మొదలగు నుండి రైతు సేవా కేంద్రాల చుట్టూ, రైతు సేవ సహకార బ్యాంకు ల చుట్టూ రైతులు తిరుగుతున్నారు. సీజన్ ప్రారంభంలోనే పంట సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయడంలో సంబంధిత అధికారులు విఫలమవడం తోనే యూరియా కొరత నెలకొన్నట్టుగా రైతులు వాపోతున్నారు. దీంతో బహిరంగ మార్కెట్లకు వెళితే ఫర్టిలైజర్స్ యాజమాన్యులు ఒక యూరియా ఇవ్వబడవు యూరియాతోపాటు డిఏపి, కాంప్లెక్స్, నీళ్ల మందులు, మాత్రలు కొనుగోలు చేసిన వారికి మాత్రమే , అది కూడా అధిక ధరలకు తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటినుండి యూరియా కొరత రైతులను వెంటాడుతోంది. వ్యవసాయ అధికారులను యూరియా కొరత ఉందని ప్రశ్నిస్తే చాలు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువ యూరియా దిగుమతి అయిందని చెబుతున్నారని రైతులు చెబుతున్నారు. మరి ఫర్టిలైజర్స్ షాప్ నిర్వాహకులు, డీలర్లు స్టాక్ వివరాలను నమోదు చేశారా?, చేసి ఉంటే ఇప్పటివరకు మండల వ్యాప్తంగా ఇంకా ఎంత యూరియా కొరత ఉంది, ఆ కొరతను తీర్చగలమా లేదా అని అధికారులు అంచనా వేయగలరా వేసారా,మరి డీలర్లు ఫర్టిలైజర్స్ యజమానులు ఆన్లైన్లో నమోదు చేశారా లేధా అనేది అధికారులే చెప్పాలని రైతులు మండిపడుతున్నారు. వారు ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయకపోవడంతోనే సమస్య ఉత్పన్నమైంది, దీంతో అధికారులు అంచనా వేయలేకపోతున్నారని రైతుల్లో చర్చానీయాంసంగా మారింది. కావున ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి కావలసిన యూరియా ను సక్రమంగా సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.చాలా బాదేస్తోంది : నేను వ్యవసాయాన్ని నమ్ముకున్నప్పుడు నుండి కౌలు, గుత్తు కు సుమారు 60 ఎకరాల దాకా సాగు చేసుకునే వాడిని. ప్రస్తుతం యూరియా కొరత ఉండడంతో 40 ఎకరాలు సాగు చేసాను,ఎక్కువ ఎకరాలను సాగు చేయలేకపోయానని రైతు అభిషేక్ వాపోయాడు. ప్రస్తుతం సాగు చేసిన పంటలే ఎదుగుదల లేకుండా పోయాయి.వీటిని చూస్తే చాలా బాధేస్తుంది. పంటల సాగు కోసం లక్షలాది రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే యూరియా కొరత వెంటాడుతోందని రైతు వాపోయాడు. న కాలంలో యూరియా అందించకపోవడంతో మొక్క ఎదుగుదల లేక దిగుబడలు అంచనా వేసిన విధంగా చేతికి అందే పరిస్థితి ఉండదు.రోజు రైతు సేవ కేంద్రాలు, సహకార బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన యూరియా దొరకడం లేదని రైతు తెలిపారు.రైతు పేరు :- అభిషేక్ ఉప్పరహాల్ క్రాస్, బొమ్మనహాల్ మండలం.





## తల్లిపాల వారోత్సవాలు




**సోమందపల్లి మనంన్యూస్ :** మండలకేంద్రంలో సిడిపిఓ శాంతా లక్ష్మి ఆధ్వర్యంలోసోమవారంతల్లిపాలవారోత్సవాలనినిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీడీవో వెంకటలక్ష్మి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వినాయక నగర్ నుండి ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిమానవహారంఏర్పాటుచేశారు.అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యం తల్లి సొంతం అని తెలియజేశారు సోమందేపల్లి పీహెచ్సీలో ఆస్పత్రికి వెళ్లే తల్లులకోసం ప్రశాంతంగా బిడ్డకు పాలు ఇవ్వడానికి అనుకూలంగా ఉండడం కోసం బ్రెస్ట్ ఫీడింగ్ రూముని సిడిపిఓ ఎంపీడీవో డాక్టర్ ప్రారంభించినారు తల్లిపాలప్రాముఖ్యతగురించిసిడిపిఓమాట్లాడుతూతల్లిపాలను బిడ్డకు కావలసిన సమతుల ఆహారం బ్యాలెన్స్ డైట్ లాగా వ్యాధి నిరోధక శక్తి పెరిగేలాగా తోడ్పడుతాయి మేధావివృద్ధి పెరుగుతుంది బిడ్డ అనారోగ్యం బారిన పడకుండా తల్లిపాలు రక్షిస్తాయి అలాగే బిడ్డతో పాటు తల్లి కూడా బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా గర్భంతో ఉన్నప్పుడు వచ్చిన మార్పులు తిరిగి యధాస్థితికి వస్తాయని తెలియజేశారుఅంగన్వాడివర్కర్స్హెూమ్ విజిట్ కు వెళ్ళినప్పుడు గర్భవతులకు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సుభారాణి అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



విజయవాడలో నిర్వహించిన ఆప్కాబ్ 62వ స్థాపన దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు ,సహచర డీసీసీబి బ్యాంక్,పిఏసీఎస్ ఛైర్మన్ లు, అధికారులతో కలిసి పాల్గొన్నా ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ ఛైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి .ఈ సందర్భంగా మంత్రి అచ్చన్నాయుడు ,అప్కబ్ ఛైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డిని దుశాలువతో సత్కరించారు.



## పరిగి ప్రెస్ క్లబ్ కోసం స్థలంను కేటాయించండి

### ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన పరిగి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

**పెనుగొండ/పరిగిఆగస్టు 04 (మనంన్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా, పెనుగొండ నియోజకవర్గం, పరిగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ స్థలము కొరకు సోమవారం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో హసీనా సుల్తానాకి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గిరీష్ కుమార్ కార్యవర్గం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పత్రికల్లో ఛానల్లో పనిచేస్తున్న విలేకరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ హసీనాసుల్తానాకు పరిగి మండల విలేకరుల సంఘం తరపున వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్,రమేష్,మూర్తి,హరి, శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,నవీన్, మధు,చాంద్ భాషా,మహేష్, రామకృష్ణ,పాల్గొన్నారు.



## మునిసిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా ఫింగర్ ప్రింట్ డివైజ్‌లను పంపిణి



**హిందూపురం ఆగస్టు 04 (మనంన్యూస్):** స్థానిక పురపాలక సంఘం పరిధిలోపట్టణపేదరికనిర్మూలనసంస్థపరిధిలోనిస్వయం సహాయక సంఘాలకు సేవలు వేగంగా అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, పురపాలక శాఖా మంత్రి పి. నారాయాణ, గౌరవనీయులైన హిందూపురం శాసన సభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర మరియు కేంద్ర సేవలను, పథకాలను వేగంగా మహిళలకు అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విధానానికి అడుగులు వేస్తుంది.అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలోని 2680 సంఘాలు ఉండగా 81 ఎస్.ఎల్.ఎఫ్.లకు 66 మంది ఎస్.ఎల్.ఎఫ్.ల నుండి వచ్చిన డిజి లక్ష్మి(డిజిటల్ లక్ష్మి) సభ్యులను వైట్ లిస్టు చేయడం జరిగింది. అందులో 36 మంది డి.జి.లక్ష్మి లకు సి.యస్.సి.లాగిన్ ఐ.డి. వచ్చిన వారికి మెప్మాకు చెందిన పలు యాప్ లు మరియు అన్ని ప్రభుత్వ పథకాలు ఆన్లైన్ ద్వారా ప్రజలకు అందజేయాలని ఎన్నిక కాబడిన వారికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ చేతుల మీదుగా ఫింగర్ ప్రింట్ డివైజ్ లను పంపిణి చేయడం జరిగింది. ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, ఋణాల వివరాల లావాదేవీలుఅప్పటికి అప్పుడు తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా ప్రభుత్వం అందించిన ఫింగర్ ప్రింట్ డివైజ్ లు ఉపయోగపడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సి.యస్.సి. మేనేజర్ పాండురంగయ్య, కేశవ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న పోలీస్ అధికారి గోవిందకు బ్రిగేడియర్ మొహమ్మద్ ఉస్మాన్ 2025 జాతీయ పురస్కారం

**హిందూపురం ఆగస్టు 04 (మనం న్యూస్) :** హిందూపురానికి చెందిన ఓ మైనర్ బాలిక పై కర్ణాటక రాష్ట్రం హెూస్కోటలో లైంగిక వేధింపుల కేసులో సామాజిక సేవకుడు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ సహకారంతో బాధితురాలి కి హిందూపురం పట్టణం లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ మహేష్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం బాషా సహకారంతో జీరో ఎఫ్ఐ ఆర్ నమోదు చేసి సహకారం అందించారు అనంతరం కర్ణాటక రాష్ట్రం హెూస్కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ వారి



బృందం నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారుఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మానవత్వాన్ని చాటుకున్న కర్ణాటక రాష్ట్ర హెూస్కోట పోలీస్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవింద్ కు బ్రిగేడియర్ మొహమ్మద్ ఉస్మాన్ 2025 జాతీయ పురస్కారం అందజేశారు హిందూపురం పోలీసు అధికారులుకర్ణాటకహెూస్కోటపోలీసు అధికారులు మానవత్వాన్ని చాటుకొని కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేసి సహాయ సహకారాలు అందించినందుకుపోలీసుఅధికారులనుసిబ్బందిని దుశ్శాలువతో అఖిలభారతషహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షుడుఉమర్ఫారూఖ్ఖాన్ సత్కరించి కానిస్టేబుళ్లు రామంజి నేయులు మహిళా కానిస్టేబుల్ ప్రేమ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తమ్మడేపల్లి శ్రీ జుంజప్ప స్వామికి ప్రత్యేక పూజలు

– శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులకు అన్నదాసోహం



**అమరాపురం,ఆగస్టు 04, మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ జుంజప్ప స్వామి వారికి శ్రావణమాసం రెండవ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ప్రధాన పూజారప్ప పాతప్ప స్వామి తెలిపారు.మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారి కూడా శ్రావణమాసం రెండవ సోమవారం స్వామి వారి సన్నిదానంలో భక్తులకు అన్నదాసోహం చేపట్టారు.ఈ కార్యక్రమంలో తమ్మడేపల్లి గ్రామస్తులే కాకుండా గౌడన కుంట,దేవగాన పల్లి,నాగవ్వనహళ్లి,వలస,విరుప సముద్రం, వీరాపురం,పుల్లీకుంట,అమరాపురం మండలంలోని వివిధ గ్రామాలు,కర్నాటక లోని పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 170.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**ధర్మవరం ఆగష్టు 04 మనం న్యూస్ :** ధర్మవరం మండలం సీతారాంపల్లి క్రాస్‌వద్ద అక్రమంగా లారీలో తరలివెళ్తున్న పి.డి.ఎస్. బియ్యాన్ని సోమవారం రూరల్‌పోలీసులు పట్టివేశారు.రూరల్ ఎస్.ఐ. శ్రీనివాసులు,రెవెన్యూ అధికారి కేశవనాయుడు, డిప్యూటీ తహసీల్దార్, వి.ఆర్.ఓలు కలసి సీతారాంపల్లి క్రాస్ వద్ద బియ్యపు లారీని పట్టుకున్నారు. 341 సంచుల్లో 170.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. బుక్కపట్నం మండలానికి చెందిన లారీ డ్రైవర్ గుజ్జుల సతీష్ ను అరెస్ట్ చేశారు. సోమందేపల్లికి చెందిన నరేష్, చెన్నే కొత్తపల్లికి చెందిన సద్దాంలు ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రీయ విశ్వ విద్యాలయంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈ.బి దేవి



**అనంతపురం ఆగష్టు 04 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ఇటీవల పలువురు విద్యార్థులు అశ్వస్థతకు గురికావడం విధితమే. విషయాన్ని తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఈ.బి దేవి వెంటనే స్పందించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించారు. అస్వస్థతకుగురైన విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించారు. జ్వరంతోపాటు దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉన్నా యని వైద్యులు గుర్తించడం జరిగింది. యూనివర్సిటి క్యాంపస్ లోనే వైద్య చికిత్స శిభిరం నిర్వహించి అశ్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించారు. సోమవారం మరోసారి ఆమె యూనివర్సిటిని సందర్శించి అక్కడి అధికారులు విద్యార్థులతో మాట్లాడారు. ఆరోగ్యాలు ఎలా ఉన్నాయన్నది ఆరా తీసారు.ఈ సందర్భంగా డి.ఎం. అండ్.హెచ్.ఓ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల వల్ల వైరల్ ఇన్ఫెక్షన్స్ సోకి అశ్వస్థతకు గురికావడం జరిగిందన్నారు.ప్రస్తుతం అందరి ఆరోగ్యాలు బాగున్నాయన్నారు.అయినప్పటికీమరో సారి వైద్యశిభిరం నిర్వహిస్తామన్నారు.

## తల్లిపాలతోనే ఆరోగ్యం.. నేడు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవం



డాక్టర్. కె. మౌనిక రెడ్డి

**అనంతపురం ఆగష్టు 04 మనం న్యూస్ ప్రతినిధి :** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఎన్నో పోషకాలున్న ఈ పాలు పసిపిల్లల్ని చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో తోడ్పడతాయని అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ పీడియాట్రిక్స్, నియోనాటాలజిస్ట్ డాక్టర్ పేర్కొన్నారు. మంగళవారం జరుగబోవు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలనుపురస్కరించుకొనిఆమె మాటాడుతూ గత కొంత కాలంగా తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకపోవడం అనే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. అప్పుడే తల్లి అయిన వారిలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఏదో ఒక కారణంతో తల్లిపాలు బిడ్డలకు ఇవ్వడం లేదన్నారు. గత రెండు మూడేళ్లుగా ఇలాంటి మహిళల సంఖ్య వేగంగా పెరుగు తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ తీసుకున్న ఆహారం తేలిగ్గా,సులభంగాజీర్ణంకావడానికితల్లిపాలే సరైనవని డి.ఎం.అండ్ హెచ్.ఓ పేర్కొన్నారు. తల్లిపాల ద్వారానే బిడ్డకు కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్లు, మిటమిన్లు, మినరల్స్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియంఅందుతాయన్నారు.అంతేకాదు.. వాటిలో ఎలాంటి హానికరమైన సూక్ష్మక్రిములు ఉండవన్నారు.కాబట్టివీటినితీసుకున్న పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు.. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గా పని చేస్తుందన్నారు అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైందన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత నాలుగు నుంచి 5 రోజులపాటూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే పాలను 'ముర్రు పాలు' అంటారన్నారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయన్నారు. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కలుగ నివ్వవన్నారు.. రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు.అంతే కాదు ఎదిగే బిడ్డ వయసుకు తగ్గ బరువు ఉండేలా చూడడంలోనూ తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కేవలం చిన్నప్పుడే కాదు.. పెద్దయ్యాక కూడా అధిక బరువు, స్థూలకాయం.. వంటి సమస్యల బారిన పడకుండా కూడా తల్లిపాలు కాపాడ తాయన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయన్నారు. గర్భస్థ సమయంలో పెరిగిన బరువు తగ్గడం, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలకు కూడా తల్లి పాలు దోహద పడతాయన్నారు.బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమన్నారు.. అయితే ఆరు నెలలు దాటిన తర్వాత చాలామంది పిల్లలకు ఘనాహారం ఇవ్వటం ప్రారంభిస్తారని, ఈ క్రమంలో తల్లిపాలు ఇవ్వడం ఆపేస్తుంటారన్నారు. దీని ఫలితంగా పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.. కాబట్టి ఆరు నెలలు దాటిన తర్వాత కూడా పిల్లలకు ఘనాహారంతో పాటు మధ్య మధ్యలో తల్లిపాలు కూడా ఇవ్వడం మంచిదన్నారు. కనీసం సంవత్సరం వరకైనా వీటిని కొనసాగించడం బిడ్డకే కాదు తల్లికి కూడా శ్రేయస్కరమని డాక్టర్. మౌనిక రెడ్డి పేర్కొన్నారు.

## నేడు మడకశిరలో జరిగే చంద్రన్న సుఖీభవను జయప్రదం చేయండి

– సింగల్ విండో అధ్యక్షుడు మండల కన్వీనర్‌లు



**అమరాపురం,ఆగస్టు 04,మనం న్యూస్:** నేడు మంగళవారం మడకశిర పట్టణంలో జరిగే చంద్రన్నసుఖీభవ కార్యక్రమంను జయప్రదం చేయాల్సిందిగా అమరాపురం సింగల్ విండో అధ్యక్షులు ఎన్.గణేష్,టిడిపి మండల కన్వీనర్ ఇ.క్రిష్ణ మూర్తిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీలో భాగంగా ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతన్న బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమా చేసిన విషయం తెల్సిందేనన్నారు.ఈ నేపథ్యంలో నేడు మడకశిరలో రాష్ట్ర ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చంద్రన్న సుఖీభవ కార్యక్రమంలో భాగంగా 1000 ట్రాక్టర్లతో బారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు మెట్టు బండ శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గరనుంచి పట్టణంలో ట్రాక్టర్ లతో రైతులు పార్టీ శ్రేణులు కలసి భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ తమ ట్రాక్టర్లతో మడకశిరలో జరుగు చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి విధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు, జడ్పిటిసిలు, మార్కెట్ యార్డ్ కమిటీ, సింగల్ విండో అధ్యక్షులు, ఎంపీటీసీలు,



సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు తమవంతు బాధ్యతగా తరలి రావాల్సిందిగా వారు కోరారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ తెల్లచొక్కా షర్ట్, తెల్ల పంచ, ఆకుపచ్చ టవలు ధరించి రావాలని గణేష్,క్రిష్ణ మూర్తి లు కోరారు.

## ఘనంగా శ్రావణమాసం... పల్లకిలో స్వామివార్ల విగ్రహాల ఊరేగింపు

**కనేకల్ ఆగస్టు 4 మనం న్యూస్ :** శ్రావణ 2వ సోమవారం నాడు మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం లో వెలసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి,సిద్ధప్పస్వామివార్లఉత్సవవిగ్రహాలను పల్లకిలో అలంకరించి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పురా వీధుల్లో ఊరేగింపులో నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఊరేగింపు కార్యక్రమంలో భాజా భజంత్రీలతో భక్తుల నడుమ పల్లకిలో ఊరేగింపు జరిగింది. భక్తులు వారి వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కడుపు నొప్పితో మహిళ మృతి

**అగళి,ఆగస్టు 04 మనంన్యూస్:** మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామానికి చెందిన గొల్ల చిత్తప్ప భార్య గొల్లపుట్టక్క 52 సంవత్సరాలు అను ఆమె బహిష్టు సమయంలో కడుపునొప్పితో బాధపడుతుంది నిన్నటి దినము అనగా ఆదివారం (3.8.2025 వ తేదీ) సాయంత్రం సుమారు 6:30 గంటలకు తన పత్తి పంట క్రాస్ చేయుటకు కూలి మనుషులు వచ్చినందున డబ్బులు ఇవ్వమని భర్తను అడిగినందున ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవు తరువాత ఇస్తాను అని చెప్పగా ఆ విషయంలో తన భర్తతో వాదలాడుకుని కోపంతో ఉండి మరియు తనకున్న కడుపునొప్పి కి బెంగళూరు ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో చూపించిన కూడా నయం కానందున తన జీవితం పై విరక్తి చెంది పత్తి పంటకు వాడే పురుగుల మందును త్రాగి తుంకూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ దినము 4.8 .2025 వ తేది చనిపోయినది. మృతురాలి కొడుకు శివలింగ ఫిర్యాదు ఇచ్చినందున అగలి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## అంగరంగ వైభవంగా మోతకుపల్లి నందు శ్రీ గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





**హిందూపురం ఆగస్టు 04 (మనం న్యూస్):** హిందూపురం పట్టణంలో మోతకుపల్లి నందు శ్రీ గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మోతుకపల్లి గ్రామస్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల నుండి శ్రీ గంగమ్మ దేవి అమ్మవారికి పంచామృత మహాభిషేకము, కలశార్చన, నవగ్రహ హెూమం, చండీ హెూమం, మహా పూర్ణాహుతి మహా మంగళహారతి, అర్చన, అభిషేకాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్,కౌన్సిలర్ సతీష్ కుమార్, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, లేపాక్షి మండల కన్వీనర్ అభిషేక్, ఆలయ నిర్వాహకులు శ్రీకాంత్, టీడీపీ నాయకులు చంద్ర మోహన్ యాదవ్, హరీష్ కుమార్, ఆనంద్, శ్రీనివాసులు, రామిరెడ్డి భక్తాదులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కణేకల్ ఆగస్టు 4 మనం న్యూస్ :** గ్రామాల్లో ప్రజా సమస్యలు తీర్చేందుకే మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు " ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ను నిర్వహించినట్లు స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆ కార్యాల తహసిల్దార్ బ్రహ్మయ్య సమక్షంలో మండలంలోని ఆయా శాఖల అధికారుల నేతృతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజలు వారి సమస్యలనువినతిరూపంలో ఆయా శాఖల అధికారులకు అందించారు. ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా పరిష్కార వేదికలో 5 అర్జీలను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన 'చవ్వా'

**అనంతపురం, ఆగస్టు 4 మనం న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ సీనియర్ నాయకులు, చిత్తూరు పార్లమెంట్ పరిశీలకులు చవ్వా రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, రెడ్డప్ప లు సోమవారం తిరుపతిలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ, పార్టీ పటిష్టతపై చర్చించుకున్నట్లు చవ్వా రాజశేఖరరెడ్డి మీడియాకు తెలిపారు.



## పని ఒత్తిడి తగ్గించండి



**సోమందేపల్లి ఆగష్టు 4 మనంన్యూస్ :** ప్రభుత్వం అంగన్వాడీ కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని తెలియజేస్తూ సోమవారం స్థానిక సోమందేపల్లి లోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్మికులు మొబైల్స్ వెనక్కి ఇచ్చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా అంగన్వాడీ కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలకు 2 మొబైల్ ఇచ్చి ఆ మొబైల్ సరిగ్గా పనిచేయడం లేదని నెట్వర్క్ అందక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పనికి అవసరమైన మొబైల్స్ అందించకుండా సరిగా పనిచేయని మొబైల్స్ ఇవ్వడంతో పని ఒత్తిడి పెరిగి పిల్లల పైన ధ్యాస తగ్గుతుందని యూనియన్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మొబైల్స్ తిరిగి ఈచేస్తున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు పని ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సిఐటియు యూనియన్ నాయకురాలు శ్రీదేవి ప్రాజెక్టు కింద పని చేసే అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు

## ఎరువుల కొరత తీర్చండి

- కలెక్టర్‌కు విన్నవించిన చవ్వా రాజశేఖరరెడ్డి



**అనంతపురం, ఆగస్టు 4 మనం న్యూస్ :** చిత్తూరు జిల్లాలో ఎరువుల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు చిత్తూరు పార్లమెంట్ పరిశీలకులు చవ్వా రాజశేఖరరెడ్డితోపాటు చిత్తూరునియోజకవర్గఇన్‌ఛార్జ్ఎంసీవిజయానందరెడ్డి,పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్‌లు వినతి పత్రం అందజేశారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్, పాల యకరి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ రాజా, రైతు నాయకులు కృష్ణారెడ్డి, మొదలియార్ రాష్ట్ర విభాగ అధ్యక్షులు జ్ఞాన జగదీష్, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయసింహారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ గాయత్రీ దేవి, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కిషోర్ రెడ్డి, పూతలపట్టు మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఐరాల మండల పార్టీ కన్వీనర్ బుజ్జీ రెడ్డి, తవణంపల్లి మండల కన్వీనర్ హరి రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**కణేకల్ ఆగష్టు 4మనంన్యూస్ :** పట్టణంలోని శ్రీశ్రీచిక్కణేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఎలక్ట్రికల్ పోల్ నుండి తీగ తెగి కిందపడింది. ఆ సమయంలో అటుగా వెళుతున్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల నుండి సమాచారం అందుకున్న సబ్ స్టేషన్ లోని విద్యుత్ ఆపరేటర్ వెంటనే సప్లై నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని అక్కడివారు తెలిపారు.

## మాల కులస్తులపై దాడులను అరికట్టండి

**అనంతపురం ఆగస్టు 4 మనం న్యూస్ :** మాల మహానాడు పివిఆర్ వర్గం యువజన జిల్లా అధ్యక్షుడు బండారు మనోజ్ కుమార్, మాల మహానాడు లీగల్ సెల్ అడ్వైజర్ అశోక్ కుమార్ సోమవారం అనంతపురం ఎస్పీ జగదీష్ ను కలిసి జిల్లాలో మాల కులస్తులపై జరుగుతున్న దౌర్జన్యాల గురించి వివరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం గురించి, దేవాలయాల ప్రవేశాల గురించి మెమొరాండాన్ని ఎస్పీకి అందజేశారు.

## మున్సిపల్ పాఠశాలల స్వీపర్లు,వాచ్మెన్లకు వేతన బకాయిలు చెల్లించాలి

- కార్మికుల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు వేయాలి - మునిసిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

- ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్



**అనంతపురం ఆగష్టు 04 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్మెన్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావనికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, వాచ్మెన్లు గా దశాబ్దాల పాటు పనిచేస్తున్న పార్ట్ టైం కంటీన్ జెంట్ వర్కర్లకు రు.4 వేలు వేతనం ఇస్తున్నారన్నారు. వీరు ప్రతిరోజూ రెండు గంటల పాటు పనిచేయాల్సి ఉండగా పి.హెచ్.ఎమ్ లు మాత్రం రోజంతా పనిచేయాలని, లేదంటే ఏదో ఒక సాకుతో తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు. వేతనాలు బిల్లులు పెట్టే విషయంలో ఆ సెక్షన్ చూస్తున్న వారు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఇప్పటికి 6 నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయన్నారు. కార్మికులు చెప్పులు అరిగేలా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదన్నారు.ఇన్ని నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఏ విధంగా కార్మికులు బతకాలో అధికారులు ఒకసారి ఆలోచించాలన్నారు.దీనితో పాటు కార్మికుల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు వేయాలన్నారు. ఇదివరకు పనిచేసిన కమీషనర్లకు ఎన్ని దఫాలుగా విన్నవించినా ఎవరూ పట్టించు కోలేదన్నారు. ఇప్పుడున్న కమీషనర్ సానుకూలంగా స్పందించినా సంబంధిత సెక్షన్‌లో అమలు కాలేదన్నారు. కనుక బకాయి ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని, వేతనాలు కార్మికుల ఖాతాల్లో నేరుగా జమచేసేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,స్కూల్ స్వీపర్లు వాచ్మెన్ల సంఘం నాయకులు రఫీ,అసేన్, శివ,కుళ్ళాయప్ప,పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో వైభవంగా పల్లకి సేవ



**ధర్మవరం ఆగష్టు 04 మనంన్యూస్ :** పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో సోమవారం సాయంత్రం స్వామివారి ఉయ్యాలోత్సవం,పల్లకి సేవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు కైపా ద్వారకనాథ్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో శివ భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.పల్లకిసేవ ఉత్సవానికి ఉభయసేవాకర్తలుగా పాముల నరసిం హులు (చిన్నూరు) ధర్మపత్ని సులోచన, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. దేవాలయ ఆవరణం శివ నామస్మరణతో మారుమ్రోగింది.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

డిఎస్‌పి ఆదినారాయణ



**పుట్టపర్తి ఆగస్టు 4 మనంన్యూస్** :జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లోసోమవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులపై విచారణ జరిపి తక్షణమేపరిష్కారంచూపాలని,సంబంధితఅధికారులకు డిఎస్‌పి సూచించారు. ఈ కార్యాక్రమంలో కుటుంబ కలహాలు, భూ సమస్యలు , సైబర్ మోసాలు,ఆస్థిపంపకాలువంటివాటిపైఫిర్యాదులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పితో పాటు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు



# గుండెపోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళులు

కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుంది - రాష్ట్ర మంత్రి సవితమ్మ

**గోరంట్ల ఆగస్టు 4 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రెండవవాడు వడ్డి వారి వీధిలో నివాసమున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త 234 బూత్ కో కన్వీనర్ తలారి రఘు అకస్మాత్తుగా ఉండిపోటుతో మృతి చెందాడు. వెను వెంటనే విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సోమవారం మృతుడు ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి పార్టీ జెండా కప్పి ,పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుందని, వారి తల్లిదండ్రులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 20,000 వేల రూపాయలుతెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ 10,000వేలరూపాయలు,తక్షణ సాయం క్రింద ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి



**ఓడి చెరువు, ఆగస్టు 04,మనంన్యూస్:** అంగన్వాడీలకు కనీస వేతనం రూ:25,000 చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కుల్లాయప్ప, ప్రాజెక్టు కార్యదర్శి రంగమ్మ డిమాండ్ చేశారు సోమవారం స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ కార్యాలయం నందు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. సందర్భంగా సిఐటియు కార్యదర్శి కుల్లాయప్ప యూనియన్ నాయకురాలు రంగమ్మ మాట్లాడారు. ప్రభుత్వంఅంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన 2జి సిమ్ములు సరిగా పనిచేయడం లేదని దీంతో పని భారం అవుతుందని ఆరోపించారు. సరిగా పనిచే సిమ్ములు వల్ల ఉపయోగం లేదని సెల్ ఫోన్ తో పాటు సిమ్ములు కూడా ఆఫీసులోకి రిటర్న్ ఇవ్వడం జరిగిందన్నారు. ఫేషియల్ యాప్, వికేవైసీ, చేయాలంటే చాలా కష్టంగా ఉందన్నారు. వాటి స్థానంలో5జీ సిమ్ములు, మొబైల్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కనీస వేతనం 26,000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, మండల కన్వీనర్, కుల్లాయప్ప, ప్రాజెక్టు కార్యదర్శి రంగమ్మ, అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, కోశాధికారి కిష్టమ్మ, సెక్టార్ లీడర్లు, మణిమాల సుజాత, షమీము, వరలక్ష్మి ఆదిలక్ష్మి, సరళ, తదితరులు పాల్గొన్నారు,

# రైతులకు సక్రమంగా యూరియా సరఫరా చేయాలంటూ జెడిఎస్ ధర్నా



**బళ్ళారి, ఆగస్టు 03, మనం ప్రతినిధి** : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతులకు సక్రమంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలంటూ సోమవారం జెడిఎస్ పార్టీ నేతృత్వంలో జిల్లా అధికారి కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడిఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీన ల్లి, తాయన్న మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ రైతుల సంక్షేమాన్ని సంపూర్ణంగావిస్మరించిందని,అందువల్లరాష్ట్రంలోరైతులుకనీసం యూరియాను అవసరం మేరకు అందుకోలేక పోతున్నట్టు వాపోయాడు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే యూరియాను స్టాక్ ఉంచాల్సింది పోయి నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రస్తుతం యూరియా కొరత రాష్ట్రవ్యాప్తంగా రైతులను వేధిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఎన్నికల్లో గ్యారెంటీలను ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయడానికినానాఅవస్థలుపడుతుందన్నారు.పైగా రోజుకి అవినీతి రోజుకో స్కాములలో ప్రభుత్వం మునిగిపోతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వానికి ఏమి చేయాలో పాలుపోవడం లేదన్నారు. ఇప్పటికైనా పరిస్థితిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరమయ్యే ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర గవర్నర్కు పంపిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రైతు నాయకుడు, పండిత లక్ష్మీకాంత్‌రెడ్డి,జెడిఎస్‌పార్టీకార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నాటక రంగానికి బళ్ళారి రాఘవ సేవలు అపారం

ఆంధ్ర నాటక అకాడమీ అధ్యక్షుడు, ఉమ్మడి గోపాలకృష్ణ



**బళ్ళారి, ఆగస్టు 03, మనం ప్రతినిధి :**
విశ్వవిఖ్యాత నాట్య కళా ప్రపూర్ణ, బళ్ళారి రాఘవ కళా రంగానికి అందించిన సేవలు అపారమని, ఆంధ్ర నాటక అకాడమీ అధ్యక్షుడు, నటుడు గుమ్మడి గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని రాఘవ కళామందిరంలో బళ్ళారి రాఘవ 145వ వార్షిక జయంతి సందర్భంగా జరిగిన నాటక ఉత్సవాలలో, ప్రతిఏటా రాఘవ మెమోరియల్ అసోసియేషన్ వారు అందించే రాష్ట్రస్థాయి బళ్లారి రాఘవ పురస్కారాన్ని అందుకొని, సభను ఉద్దేశించి మాట్లాడారు. మూలత అనంతపురం జిల్లాకి చెందిన బళ్ళారి రాఘవ, అతిపిన్న వయసులోనే బళ్ళారి నగరానికి విచ్చేసి చదువుతోపాటు నాటకాలలో ఉత్సాహంగా పాల్గొనేవాడు అన్నారు. తన అద్భుత ప్రతిభతో పలు నాటకాలలో నటించి దేశ విదేశాలలో మెప్పు పొందడమే కాకుండా భారతదేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చిన మహానుభావుడుగా వివరించారు. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి, వెలిదండ నిత్యానందరావు మాట్లాడుతూ, బళ్ళారి రాఘవ కేవలం పురుష పాత్రలోనే కాకుండా స్త్రీ పాత్రలను కూడా పోషించి తన అద్భుత ప్రతిభను చాటుకున్నాడన్నారు. కళా రంగం బళ్ళారి రాఘవ ప్రతిభను ఎన్నిటికి మరిచిపోదని స్పష్టం చేశారు. నాటక రంగం అభివృద్ధికి కళాకారుల ప్రోత్సాహానికి బళ్లారిలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ నేతృత్వంలో రాఘవ కళామందిరం వారు చేస్తున్న కార్యక్రమాలు అత్యద్భుతంగా కొని ఆడారు. కార్యక్రమాలలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కే కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు కొనుగోలు చెన్నప్ప, కార్యదర్శి ఎన్ ప్రకాష్, ఉపాధ్యక్షుడు హెచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి ధనుంజయ, సహ కార్యదర్శి ఎం రామాంజనేయులు, భజంత్రీ రమణప్ప, సీనియర్ పాత్రికేయులు, నాటక రంగ కళాకారుడు జి ప్రభాకర్ లతోపాటు కళాభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా నాట్ ఎక్కడ మండలి విజయవాడ సంస్కార భారతి అధ్యక్షుడు, డా. పివిఎన్ కృష్ణ రచన మరియు దర్శకత్వంలో రూపొందించిన జయహో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అనే తెలుగు చారిత్రాత్మక నాటక ప్రదర్శన జరిగింది.



# వైసిపి చౌకబారు రాజకీయాలకు కాలం చెల్లింది

- జగన్ విలువ లేని రాజకీయాలు మానుకోవాలి - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి ఆగస్టు 4 మనం న్యూస్ :** విలువలు లేని రాజకీయాలను జగన్ మానుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఒక ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. తన వైకాపా పార్టీ కనుమరుగు కాకుండా రాజకీయ ఉనికిని చాటుకునేందుకు జగన్ తన సాక్షి మీడియా ఛానల్ విలువలేని రాజకీయాలను ప్రోత్సహిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మండిపడ్డారు. ఒక్క మహిళపై సభ్య సమాజం తలవంచుకునేలా నీచంగా మాట్లాడిన ప్రశాంత్ కుమార్ రెడ్డిని పరామర్శించేందుకు జగన్ హెలికాప్టర్లో వచ్చి అతనిని పక్కన కూర్చోబెట్టుకుని ప్రభుత్వంపై నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. వార్తలలో విశ్వసనీయత ముఖ్యమని వాస్తవాలు ఎక్కడ చూపించకుండా సాక్షి పత్రిక మరియు ఛానల్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ నెల్లూరు టూర్ ఫ్లాప్ కావడంతో గ్రాఫిక్స్ తో జనాన్ని చూపించుకోవాల్సిన దృష్టికి వారు వచ్చారు అని అన్నారు. నెల్లూరులో ఎవరిని అడిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచితనం గొప్పతనం గురించి చెబుతారని అలాంటి వ్యక్తి సతీమణి, ఒక ప్రజా ప్రతినిధి, టీటీడీ బోర్డు నెంబర్ ప్రశాంతి రెడ్డి గారిమీదతప్పుడుమాటలతో నోరు పారేసు కోవడం నీచమైన చర్య అని అన్నారు. ఇకనైనా విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ప్రజా శ్రేయస్సు కోరుతూ నడుచుకొంటే ప్రజల మన్నలను పొందుతావు, లేదంటే భవిష్యత్తులో రాజకీయాల్లో



వైసీపీ కనుమరగవడం ఖాయం అని అన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు ఒక మర మనిషి లాగా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అని, బాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని, అందుకే వైసిపికి భయం పట్టుకొని ఇలా దిగజాడు రాజకీయాలు చేస్తోంది

# టిడిపి కార్యకర్త భౌతిక దేహానికి నివాళులు

మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప

**గోరంట్ల ఆగస్టు 4 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణం వడ్డి వారి వీధిలో టిడిపి కార్యకర్త 243వ బూత్ కో కన్వీనర్ రఘు ఆకస్మికంగా గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మృతుడు రఘుఇంటికి వెళ్లి రఘు భౌతిక దేహానికి నివాళులర్పించి,వారి తల్లిదండ్రులను కుటుంబసభ్యులుపరామర్శించారు.కార్యక్రమంలోమాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం పట్టణకన్వీనర్‌కక్కల రఘునాథరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం

ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలను నిర్వహించాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 04 మనంన్యూస్** : ప్రతినెల 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలను నిర్వహించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జీఓఏపీ, మనమిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, ఒక నంబర్ ద్వారా 200 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందని, 9552300009 అనే నంబర్‌పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 5వ తేదీన అన్ని సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. ర్యాలీలలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని,డిఎల్డివోలుర్యాలీలనిర్వహణపైదృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జి.ఎస్.డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు స్పౌస్ కేటగిరీలో పింఛన్ల పంపిణీ

**హిందూపురం టౌన్ ఆగస్టు 4 మనం న్యూస్** : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం1 వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతు స్పౌస్ కేటగిరీలో పింఛన్లు 21 విడుద్దలైనాయి. ఈ సందర్భంగా 1 వార్డ్ కౌన్సిలర్ మల్లికార్జున 1 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున నగదు అందజేసారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పింఛన్ తీసుకునే భర్తలను కోల్పోయిన మహిళలను ఈ కొత్త లబ్ధిదారులు స్పౌస్ పెన్షన్ కేటగిరీ జాబితాలో చేర్చడం వలన ఎంతో మంది నిరుపేద వితంతు మహిళలకు ఆర్థికంగా అండగా నిలవనుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే క్రొత్త పెన్షన్ లను విడుదల చేయనుంది. క్రొత్త పెన్షన్ ల ద్వారా మరింత మంది లబ్ధిపొందనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ. రాజు. అశ్వత్ నారాయణ.రామంజి.కిష్టప్ప ప్రభు కుమార్. అశోక్. నరసప్ప. వన్నప్ప సచివాలయం సిబ్బంది. గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు విజయవంతం




**సింగనమల ఆగస్టు 4 మనంన్యూస్ :** విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు సింగనమలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగేంద్ర కుమార్ హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వందల మంది విద్యార్థులు, విద్యార్థి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం స్వార్ధంగా పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఇందులో భాగంగా గతంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కోసం, విద్యా ర్థులకు పాఠ్యపుస్తకాల కోసం అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఇటువంటి పోరాట ఫలితంగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందయన్నారు. అలాగే ఫీజు రియంబర్స్మెంట్ మీద భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం విద్య కాషాయీకరణం చేపట్టిందని దాన్ని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వాలు కట్టుకున్నాయన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి సమస్యలను పరిష్కరించేందుకు కాకుండా దొంగ జీవోలు ఇచ్చి విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను వెళ్ళనివ్వకుండా విద్యార్థి సమస్యలు తెలుసుకోకుండా విద్యార్థుల సమస్యలు చెప్పుకోకుండా చేస్తున్నారన్నారు. కేంద్రంలోని ప్రభుత్వ ఆధుని ఆదేశానుసారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజ్యాంగ యంత్రం మీద దాడి చేసి రాజ్యాంగం మౌలిక సూత్రమైన బావ బక టన స్వేచ్ఛను అరిస్తున్నారన్నారు . ఆ జీవోను వెనక్కి తీసుకోకపోతే దీనిమీద భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్య కాషాయీకరణ కుట్రను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా రాష్ట్ర నాయకులు వైటిసి రమేష్, భంగి శివ, జిల్లా నాయకులు తరిమెలగిరి, రాచేపల్లి సూర్య ప్రకాష్, భీమేష్, శివ, వెంకటేష్, వంశి, అరుణ్ రషీద్, నవీన్, ధనుష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరం

**పుట్టపర్తి ఆగస్టు 4 మనంన్యూస్** : ఒక దేశం అభివృద్ధిని శాసించే స్థాయికి కామర్స్ విభాగం చేరిందని నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరమని ఎస్ కే యూనివర్సిటీ పరీక్షల సంచారకులు వెంకటరమణ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థలలో కామర్స్ డేను సోమవారం అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.కె యూనివర్సిటీ పరీక్ష సంచాలకులు వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామర్స్ యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధి రంగం ,జాతీయ ఆదాయ అభివృద్ధిలో కామర్స్ పాత్ర ఎంతో ఉందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, బుక్కపట్నం డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు ఓబులేష్, మంగళకర విద్యాసంస్థల ఏ వో జయచంద్ర రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జడేశంకరేశ్వర స్వామికి విశేష పూజలు

– భక్తులతో పోటెత్తిన ఆలయం



**అగళి,ఆగస్టు 03 మనంన్యూస్:** అగళి మండలం కేంద్రంలో వెలసిన పురాతన కాలంనాటి దేవాలయం లోని జడే శంకరేశ్వర స్వామికి శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా విశేష ప్రత్యేక పూజలను పురస్కరించుకొని ఆలయంలో భక్తులు పోటెత్తారని ఆలయం ప్రధాన అర్చకులు మల్లేశప్ప మల్లికార్జున తెలిపారు. ఉదయం స్వామి వారికి పంచా మృతభిషేకం, రుద్రా భిషేకం తదితర అభిషేకములు జరిపి, వివిధ రంగుల పూలతో అలంకరణ చేసి మహా ప్రసాద నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అర్చకులు మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగం చేపట్టారు. స్వామి వారి సన్నిదానంలో గ్రామ ప్రజలు భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా తాగునీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేయడంతో భక్తులు,అర్చకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలే కాక ఇరుగుపొరుగు గ్రామాల నుంచి వచ్చి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాంతులు విరోచనాలతో 14 మంది హాస్పిటల్‌లో చికిత్స



**సింగనమల ఆగస్టు 4 మనంన్యూస్ :** శింగనమల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భ్రమరాంబ దేవి సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న శింగనమల మండలం సోదనపల్లి సచివాలయ పరిధిలోని పెద్ద మట్లగొంది గ్రామం నుండి వాంతులు విరేచనాల తో అడ్మిట్ అయిన 14 మందికి జరుగుచున్న చికిత్స గురించి మరియు గ్రామంలో వాంతులు విరేచనాల కు గల కారణాల్ని గురించి అక్కడే ఉన్న తరిమెల పి. హెచ్ సి వైద్యాధికారి డా. శంకర్ నాయక్ మరియు సిబ్బంది తో కారణాల్ని విచారించడమైనది. తదుపరి గ్రామంలో ఎలాంటి డయోరియా కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని ఆదేశించడమైనది. సకాలంలో మెరుగైన చికిత్స అందివ్వాలని సిహెచ్ సి సిబ్బందిని కోరడమైనది ఇందు కోసం పి హెచ్‌సిసహకారంతీసుకోమని కొరడమైనది. పి హెచ్ సి తరిమెల వైద్యాధికారి డాశంకర్ నాయక్‌తో కలసి పర్యవేక్షకుడు, ఎంఎల్‌హెచ్ పి హెల్త్ అసిస్టెంటు, ఏఎన్ఎం , ఆశా గ్రామం ను సందర్శించి అవసరమైన వారికి చికిత్స అందించి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గూర్చి తెలియ చేయడం జరిగింది

# క్షేత్రస్థాయిలో ఈ పంట నమోదు ద్వారా ఉద్యాన పంటలను పరిశీలన

ఉద్యాన అధికారి శైలజ



**సింగనమల ఆగస్టు 4 మనం న్యూస్ :** సింగనమల మండల పరిధిలోని సొదనపల్లి గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించిన ఉద్యాన అధికారి శైలజ ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ సాగుచేసిన ప్రతిఉద్యానపంటలనుతప్పనిసరిగాపంటనమోదు చేసుకోవాలని సూచించారు .పంట నమోదు ఆధారంగా ప్రభుత్వం ద్వారా పంటల బీమా పంట, నష్టపరిహారం వంటిపథకాలు లబ్ధి పొందడానికి వీలుగా ఉంటుంది అన్నారు. వర్షపాతంతక్కువఉంటేపంటలను నీటి ఎద్దండి నుంచి సంరక్షించు కోవడానికి ఉద్యాన శాఖ ద్వారా ఫారం పాండు యూనిట్ కొరకు 50% రాయితో ఇస్తున్నట్టు తెలియజేయడమైనది. అదేవిధంగా అదే గ్రామంలో ఫారం పాండు దరఖాస్తు చేసుకున్న రైతులు అట్టే పరుష రాముడు , పురుషోత్తం రెడ్డి,రామానుజన్ రెడ్డి రైతులు పొలాలను క్షేత్ర స్టాయిలో ప్రిలిమినరి సందర్శన చేసిరైతులకుఫారంపాండుయొక్కఉపయోగాలనుతెలియజేయడం అయినది. అలాగే పంట కోతానంతరం పంటలను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌస్ కూడా ఉద్యాన శాఖ ద్వారా అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ముని కుమార్, ఉమాదేవి, పాల్గొన్నారు

# నూతన తహసీల్దార్‌ను కలసిన ఎంపీపీ కమల నాగరాజు



**కుందుర్పి, ఆగస్టు 4,మనంన్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న తహసీల్దార్ ఎస్ పి. శ్రీనివాసులు ఇటీవల పదవి విరమణ పొందారు. అతని స్థానంలో మండల తహసీల్దార్‌గా ఓబులేసు బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఎంపీపీ కమలా నాగరాజు నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన రెవెన్యూ సమస్యలు స్మశాన వాటికలు, రస్తా వివాదాలు వంటి రెవెన్యూ సమస్యలకు, చొరవ తీసుకొని పరిష్కారానికి సహకరించాలని కోరారు. తహసీల్దార్ అందుకు సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలి



**ఆమడగూరు ఆగస్టు 4 మనం న్యూస్ :** అమడగూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డికి ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ లబ్ధిదారులు ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేసే విధంగా తమపై అధికారులకు, కలెక్టర్ కు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ముందుగా ఆర్డిటి లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండల బస్టాండ్ ఆవరణము నందు మానవహారంగా ఏర్పడి ప్లకార్డులతో ర్యాలీగా ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏను కేంద్ర ప్రభుత్వం రినీవల్ చేయాలని నినాదాలతో తాహసిల్దార్




కార్యాలయం వరకు వెళ్లడం జరిగినది. ఆర్డిటి లబ్ధిదారులు మాట్లాడుతూ గత 50 సంవత్సరముల నుండి ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లా నందు పేద ప్రజలను గుర్తించి వారికి ఉన్నత విద్యతోపాటు ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి ఆరోగ్యాలతో బాధ పడుతున్న వారికి హాస్పిటల్ బత్తలపల్లి అనంతపురం నందు కట్టించి, రైతులకు పాడి ఆవులతో పాటు వ్యవసాయానికి సంబంధించి నటువంటి పరికరాలను,పనిముట్లను,చెక్‌డ్యాంలను నిర్మించి, ఈ విధంగా ఎన్నో రకాలుగా పేద ప్రజలకు తోడునీడుగా ఉన్నటువంటి ఆర్డిటి సంస్థ ఈరోజు దివాలా తీసే పరిస్థితుల్లో ఉన్నందువలన, ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబును మనస్ఫూర్తిగాకోరుకుంటున్నామని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంనందుఆర్డిటి యాజ మాన్య సిబ్బంది,లబ్ధిదారులుమండలప్రజలు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారికి వినతిని ఇస్తున్న జర్నలిస్టులు



**హిందూపురం ఆగస్టు 04 (మనంన్యూస్):** జర్నలిస్టుల సమస్యలను పరిష్క రించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ హిందూపురం నియోజక వర్గ నాయకులు షబ్బీర్, గంగప్పలు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జర్నలిస్టులు రెవిన్యూ కార్యలయం ముందు నిరసన తెలిపి, రెవిన్యూ అధికారికి వి నతిని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సుదీర్ఘకారంగా పెండింగ్లో ఉన్న జర్న లిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేష న్ల జారీకి వీలుగా కొత్త జీఓ తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్య యనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల అ వార్డులను ప్రదానం చేయడం, రాష్ట్ర కేంద్రంలో వద్ద జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హొం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీ సుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు రాజేష్, అంజప్ప, నాగరాజు, శివ తదితరులు పాల్గోన్నారు.

# ఆర్‌జిపల్లిలో తీరనున్న తాగునీటి ఎద్దడి

ఆర్ జి పల్లి పంచాయతీ సర్పంచ్ సన్నమ్మ రంగయ్య

**అగళి,ఆగస్టు 04 మనం న్యూస్:** మడకశిర శాసనసభ్యులు ఎం ఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అగళి మండలం పరిధిలోని ఆర్ జి పల్లి పంచాయతీ అర్జీపల్లి గ్రామంలో త్రాగు నీటి సమస్య తీర్చడానికి ఎంపీపీ రేణుక కామరాజు ఎంపీటీసీ లక్ష్మమ్మ చంద్రప్ప,సర్పంచ్ సన్నమ్మ రంగయ్య ఆధ్వర్యంలో కొత్తగా బోర్వెల్ వెయ్యడానికి పూజ కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు రఘు,బొమ్మసాని పల్లి లింగ రాజు,చిక్కన్న, అఖిమ్ సాబ్, శివన్న,తదితర నాయకులు పాల్గొన్నారు



# శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**ఆమడగూరు ఆగస్టు 4 మనం న్యూస్ :** అమడగూరులో హై స్కూల్ దగ్గర సోమవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంచె గోపాల్, సర్పంచ్ షబ్బీర్, మేకల శ్రీనివాసులు, నక్కల చిన్నప్ప, వలసపల్లి ఆంజనేయులు, కత్తే రామలింగప్ప, దొడ్డం నరసింహ మూర్తి, సప్లేయర్ రమేష్, సాధిలి మల్లికార్జున, చవడక వెంకటరమణప్ప, దొద్దం అశోక్, చవడక రేవంత్, యాలం పవన్, దోడ్డం వేణు, ధొడ్డం లక్ష్మి నారాయణ, దోడ్డం శేఖర్, దోడ్డం మల్లికార్జున, ఇండ్లూరు రాము, లక్ష్మీనారాయణ, వెంకటరమణ, అధికారి జనార్ధన , అధికారి జయచంద్ర, యాలం శ్రీరాములు, గేడి లక్ష్మీనారాయణ, రాగి మాకల చలపతి, చవడక చక్రపాణి తదితరులు పాల్గొనడం జరిగింది..

# త్వరలో మండ్లి చెరుకు బిటిపి జలాలు, ముందస్తుగా మరమ్మత్తుల పనులు ప్రారంభం



**కుందుర్పి, ఆగస్టు 4,మనంన్యూస్** : మండల కేంద్రానికి అతి పురాతన మైనమండ్లిచెరువుకలదు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుందుర్పి మండల ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా త్వరలో మండ్లి చెరువుకు బిటిపి జలాలు వస్తున్న సందర్భంగా ముందస్తుగా చెరువులో కంపచెట్లు తొలగి ంచడం, కాలువలు, తూములు మరమ్మతుల కోసం ఇటీవల ప్రభుత్వం నుండి నిధులుమంజూరయ్యాయి. సోమవారంచెరువుకట్టసాగునీటి సంఘం అధ్యక్షు లురామ్మూర్తినాయుడు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు.

# కులం మతం ప్రాంతంతో సంబంధం లేదు అల్ ఇందాద్ చారిట్రబుల్ ట్రస్ట్

**హిందూపురం టౌన్ ఆగస్ట్ 4 మనం న్యూస్ :** హిందూపురం పట్టణంలో శిరీష అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ లో 92% శాతం లో ఉత్తీర్ణత సాధించిచింది, తల్లిదండ్రులు ఉన్నతమైన చదువు చదివించాలని తపత్రాయం పాతున్న సమయంలో ఆ విద్యార్థిని తండ్రి అనివార్య కారణం వాళ్ళనం వాళ్ల తండ్రి చనిపోవడం జరిగింది, తండ్రి ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి దూరం కావడం తో పై చదువు చదవడానికి వాళ్ళ దగ్గర ఏమాత్రం సోమతి లేదు,హిందూపురం పరిసర ప్రాంతంలో



ఉన్న ఎల్, ఆర్,జి అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్ సహకారంతో విద్యార్థినికి నీట్ పరీక్ష రాయడానికి సంసిద్ధం కావడానికి కావాల్సిన పుస్తకాలు తన సొంత డబ్బులు లతో ఉచితంగా ఆ విద్యార్థినికి అందించడం జరిగింది, విద్యార్థిని కళలుగన్న ఎన్.బి.బిస్.విద్య అభ్యశించడానికి ఎల్లప్పుడూ అల్ – ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటామని ధైర్యాన్ని, నమ్మకాన్ని తెలియజేయడం జరిగింది. సహాయంఅడిగిన వెంటనే నీట్ శిక్షణ కు పుస్తకాలు అందించినందుకు మా ప్రసాద్ ధన్యవాదములు తెలియజేయండి జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్,డి, ఎస్ అమన్,మాజీ విద్యార్థి నాయకుడు అబిలాష్, ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫరుక్, ట్రస్ట్ బ్లైడ్ అధ్యక్షులు సాదిక్, కోశధికారి అర్ఫాద్,సభ్యులు పాల్గొన్నారు

# వృద్ధులు సంక్షేమానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**ఆమడగూరు, ఆగస్టు 04 మనంన్యూస్** : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి సోమవారం వందే మాతరం టీం సభ్యులు చేయూత అందించారు. ఆశ్రమంలోని వృద్ధుల సంక్షేమం దృష్ట్యా రెండు నెలలకు సరిపడు నిత్యవసర సరుకులును ఆశ్రమానికి వందేమాతరం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వందేమాతరం టీం సభ్యులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఆమడగురు మండలంలో శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం ఎంత గర్వించదగ్గ విషయం అన్నారు. శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం గత ఆరు సంవత్సరాల నుంచి వృద్ధులకు తమ సొంత కుటుంబ సభ్యులుగా ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి వృద్ధుల బాగోగులను , వారి యోగ క్షేమాలను చూసుకుంటుందని వారు ఆశ్రమ నిర్వ కురాలైన అరుణ జ్యోతిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ వందేమాతరం టీం సభ్యులు ఆశ్రమానికి గతంలో కూడా ఎంతో సహాయ సహకారాలు అందించారని ఆమె గుర్తు చేశారు. ఆశ్రమం తరఫున వృద్ధుల తరఫున వందేమాతరం టీం సభ్యులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు




# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ

అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు – నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు

**ధర్మవరం ఆగస్టు 04 మనంన్యూస్ :** ధర్మవరం పోతుకుంట రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత ఏడాది 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన తెప్పించి వైద్యసేవలు ప్రారంభించామన్నారు. సోమవారం హరీష్ బాబు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రా



లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుమునుపు ప్రైవేట్ ఆసుపత్రు లకు,దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేదన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు హరీష్ బాబుపేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులనుఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?



- కూటమి పాలనలో దయనీయ స్థితిలో అన్నదాతలు
- ఖరీఫ్ ప్రారంభమై 2 నెలలైనా 3.26 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు
- వర్షాలు కురవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రణాళిక ఏదీ?
- క్షేత్రస్థాయిలో వేధిస్తున్న ఎరువుల కొరత
- చీనీ పంటకు గిట్టుబాటు ధర లేని దయనీయం
- ఒక్క సమీక్ష నిర్వహించలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు
- హెచ్ఎల్సీ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలి
- తక్షణం ఐఏబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలి
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వినతిపత్రం అందజేత

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 04 మనంన్యూస్ :** కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి. అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారు. బోర్ల కింద, హెచ్ఎల్సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్ఎల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతు న్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసు కున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదు కోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్ఎల్సీ, హం ద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశంనిర్వహించినీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగ లింగారెడ్డి, పురుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్

### ప్రజల కోసం ప్రజలతో కలిసి పని చేయడమే మా ధ్యేయం – నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



ధర్మవరం ఆగస్టు 04 మనంన్యూస్ : ధర్మవరం నియోజక వర్గంలోని ఎల్‌సికే పురం భవిత్ సెంటర్‌లో సోమవారం అఖిల భారతీయ సమాగం 5వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా 2025–26 విద్యా సంవత్సరానికి ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గ దర్శకత్వంలో అన్ని వర్గాల వారికి సమాన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ క్యాంప్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయన్నారు.ముఖ్యంగా, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించి, భవిష్యత్తులో తగిన విధంగా సహాయ సహకారాలు, పరికరాలు, విద్యా వనరులు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు.. జిల్లా విద్యాశాఖ, సమితి సభ్యులు, నిపుణులైన వైద్య బృందాలు కలిసి ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాయన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలు దేవుని ఆశీర్వాదమని, వీరికి మన సమాజంలో సమాన స్థానం పొందేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ట్రాన్స్పుర్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, విద్యా–ఆరోగ్య సంబంధిత ప్రయో జనాలు అందిస్తూ పిల్లల భవిష్యత్తును వెలిగించేందుకు అనేక కార్యాచరణలు చేపడుతున్నాయన్నారు. ఉచిత కృత్రిమ ఉపకరణాల ఎంపిక శిబిరం కూడా అలాంటి ప్రయత్నాల్లో ఒక భాగమన్నారు. అంతే కాక మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చెందుతోందన్నారు.. మంత్రి తరపున పిల్లలకు మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఎవరికి ఎటువంటి సహాయం అవసరమైనా తమ ఎన్డీఏ కార్యాల యాన్ని సంప్రదించవచ్చున్నారు. తాము అందరి కోసం అందుబాటులో ఉంటా మన్నారు. ఈ కార్యక్రమం పిల్లలకు మాత్రమే కాదని, వారి తల్లిదండ్రులకు కూడా ఒక ఆశాజ్యోతియని ఆయన అభివర్ణించారు. ఈ మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ద్వారా అర్హులైన విద్యార్థులకు సకాలంలో అవసరమైన సహాయాలు, మద్దతులు అందించేందుకు ప్రభుత్వం, సంస్థలు కట్టుబడి ఉన్నాయని హరీష్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, ధర్మవరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, ఏ.పీ.సి. దేవరాజ్, సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ప్రాథమిక మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జె నాగప్ప, భవిత్ సెంటర్ సిబ్బంది, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత



**బొమ్మనహాళ్ ఆగస్టు 4 మనంన్యూస్:** మండల పరిధిలోని శ్రీధర్గట్ట గ్రామానికి చెందిన జంగమ లక్ష్మీదేవి అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆ మండల టిడిపి కన్వీనర్ బలరాం రెడ్డి మృతురాలు జంగమ్మ లక్ష్మీదేవి అంతక్రియల కొరకు తనవంతుగా వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అంతకమునుపే జంగమ లక్ష్మీదేవి మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి,టిడిపి నాయకులు లారీ చంద్రారెడ్డి,సొసైటీ చైర్మన్ ఎర్రిస్వామి, చెరువు సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశులు, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడితో రోడ్డు ఎక్కిన మహిళలు



**గుత్తి రూరల్ ఆగస్టు 04 (మనంన్యూస్) :** గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు వద్ద ఉన్న 17,18 వార్డుల నందు నీళ్లు సరైన సమయానికి రావడం లేదని కాలని ప్రజలు రోడ్డు ఎక్కారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత 20 రోజులనుండిమంచినీటిసరఫరా చేయడం లేదని నేషనల్ హైవే పై మహిళలు రోడ్డుపైబైఠాయించడంతోభారీవాహనాలుఎక్కడికక్కడనిలిచిపోవడం జరిగింది. సమాచారం అందడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి ఎస్సై సురేష్ కలుగజేసుకొని వారి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో బయటాయించిన మహిళలు అక్కనుండి వెళ్లిపోవడం జరిగింది.